పారదర్శకంగా ఓటరు జాబితా

- రాజకీయ పార్టీల సూచనలు స్వీరిస్తాం
- కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకేచోట ఉండేలా చర్యలు
- సమీక్షలో కలెక్టర్ సత్య శారద

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, సెప్టెంబర్ 18: గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆమె ఇన్‌చార్జి డీపీవో రాంరెడ్డితో కలిసి ఓటరు జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం జీపీలు, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఈ నెల 13న ముసాయిదా ప్రదర్శించామన్నారు. ఈ నెల 21 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. గురువారం నుంచి మండల స్థాయిలో ఎంపీడీవోల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారన్నారు. 28న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురిస్తామన్నారు. కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండేలా చర్యలు చేపట్టి రూట్ మ్యాప్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యంతరాలు, ఫిర్యాదుకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలోని 13 మండలాల పరిధిలో 325 గ్రామ పంచాయతీలు, 2828 వార్డులు ఉన్నాయన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు వైద్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళితో కలిసి సమీక్షించారు. ఎంజీఎం దవాఖానకు ప్రతి రోజూ సుమారు రెండు వేల మంది అవుట్ పేషెంట్లు వస్తున్న నేపథ్యంలో ఓపీ యూనిట్లు వృద్ధుల వార్డుకు మార్చాలన్నారు. అలాగే, వృద్ధుల వార్డును కాకతీయ మెడికల్ కళాశాలలోని పీఎంఎస్ఎస్‌వైకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఓపీ వార్డును నవీకరించి రోగుల అంటెండెంట్ల విశ్రాంతి కోసం ఏర్పాటు చేయాలన్నారు. రోగుల సౌకర్యార్థం ఓపీలో చీటీలు అందించే కౌంటర్ల సంఖ్య పెంచాలని సూచించారు. సమావేశంలో ఆర్ఎంవోలు శ్రీనివాస్, మురళి, శేషు, రేడియాలజీ బయో కెమిస్ట్రీ, పాథాలజీ, రేడియోథెరిపీ, పీడీయాట్రిక్స్, వివిధ డిపార్ట్‌మెంట్ల హెచ్ వోడీలు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దొంతి, కలెక్టర్ సత్య శారద

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 18: నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రిని గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని సర్వాపురం శివారులో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రిలో ఏర్పాట్లను బుధవారం సాయంత్రం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. వారి వెంట ఆర్డీవో కృష్ణవేణి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జడ్పీ సీఈవో రాంరెడ్డి, టీజీఎంఐడీసీ ఈఈ ప్రసాద్, తహసీల్దార్ రాజేశ్, ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

విధి నిర్వహణలో జవాబుదారీతనం అవసరం

అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్

వరంగల్, సెప్టెంబర్ 18: విధి నిర్వహణలో అధికారులతోపాటు సిబ్బంది జవాబుదారిగా ఉండాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులతో బుధవారం ఆమె పలు అంశాలపై సమీక్షించారు. నాలాలు, చెరువులు, బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పార్కులు, ప్రభుత్వ ఆస్తుల సమాచారంతోపాటు పక్కా, బీపీఎల్ గృహాలపై క్షేత్రస్థాయిలో సర్వే చేసి వివరాలు వెల్లడించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై ఇన్‌చార్జి సిటీ ప్లానర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రకటన బోర్డుల రెన్యూవల్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. గ్రీవెన్స్ ఫిర్యాదులపై దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. మళ్లీ ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Siddamalla Soujanya, W/o: Raju, Age: 36 years, Occ: House hold, R/o: H.No. 2-29/1, Kothakonda village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the House with open place admeasuring to an House number 2-29/1 (Assessment No. 285), admeasuring to an extent of 227.77 Square yards or 190.44 Square meters, Tin sheet house plinth area 100.00 Square feets, within the boundaries
North: Plot of Chityala Chinna Venkataiah
South: House of Varikala Prabhakar
East: Earthen Road
West: Plot of Siddamalla Saraiah
is situated at Kothakonda village Bheemadevarapally mandal of Hanamakonda dist
Date: 18-09-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

'జాతీయ గీతాన్ని అవమానించడం సిగ్గుచేటు'

వర్ధన్నపేట, సెప్టెంబర్ 18: జాతీయ, రాష్ట్ర గీతాన్ని కాంగ్రెస్ నాయకులు అవమానించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్ధన్నపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవం పేరుతో కాంగ్రెస్ నిర్వహించిన ఉత్సవంలో వర్ధన్నపేటలో ఎమ్మెల్యే నాగరాజు, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ, రాష్ట్ర గీతాలను అవమానపరిచేలా ప్రవర్తించడం బాధాకరమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చిలుముల్ల కొమురయ్య, ఐత ఎల్లయ్య, తాటికాయ సురేశ్, కొండేటి సంపత్, సారయ్య, వేణు, వంశీ, కృష్ణమూర్తి, ప్రభాకర్, రాజు, భిక్షపతి, తరుణ్, రాజశేఖర్, రవి పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

ఖిలావరంగల్, సెప్టెంబర్ 18: ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం కాశికుంటలో జరిగింది. మిల్స్ కాలనీ సీఐ పీ మల్లయ్య కథనం ప్రకారం.. ఎలిసోజు అనిరుద్(28) రెండేళ్ల క్రితం అప్పు చేసి మెడికల్ స్టోర్ ఏర్పాటు చేసుకున్నాడు. ఈ స్టోర్ సరిగా నడవకపోవడంతో అప్పులు, వడ్డీలు కట్టలేక మనస్తాపం చెందాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన అతడు బుధవారం తెల్లవారుజామున ఇంటిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి వెంకటాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

అంబులెన్స్ పైలట్‌పై దాడి

ఖిలావరంగల్, సెప్టెంబర్ 18: అంబులెన్స్ పైలట్‌పై దాడి చేసిన ఘటన మంగళవారం అర్ధరాత్రి బట్టలబజార్ ఆర్వోబీపై జరిగింది. మిల్స్‌కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. పర్వతగిరి మండలానికి చెందిన 108 అంబులెన్స్‌లో ఏనుగల్లు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని ఎంజీఎం దవాఖానకు పైలెట్ కుమారస్వామి తరలిస్తున్నాడు. బట్టలబజార్ ఆర్వోబీపై వినాయక నిమజ్జన బృందం డ్యాన్స్ చేస్తున్నది. అంబులెన్స్ సైరన్‌ను పట్టించుకోకపోవడంతో పేషెంటును దవాఖానకు తరలించేందుకు ఓవర్ టేక్ చేస్తుండగా ట్రాక్టర్ ట్రాలీ కుడివైపు తాకింది. మద్యం మత్తులో ఉన్న కొందరు అంబులెన్స్ అద్దాలు పగులగొట్టి పైలెట్‌పై దాడి చేశారు. కుమారస్వామి కన్ను, తలకు గాయాలు కాగా, అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మిల్స్‌కాలనీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రేపు ములుగురోడ్డులో జాబ్ మేళా

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 18: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 20న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఉమారాణి తెలిపారు. హైదరాబాద్‌లోని ఆక్సిస్ బ్యాంకులో 50 బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్, వరంగల్‌లోని ముథూట్ మైక్రోఫిన్ లిమిటెడ్‌లో 50 రిలేషన్‌షిప్ ఆఫీసర్లు, 10 బ్రాంచ్ రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. వివరాలకు ఆక్సిస్ బ్యాంకు 7093168464, మూథూట్ మైక్రోఫిన్ 9014414248 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నేడు సీకేఎం కాలేజీలో..

మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ కళాశాలలో నేడు ఉదయం 9.30 గంటలకు మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.శశిధర్‌రావు తెలిపారు. కనెక్ట్, అన్నపూర్ణ ఫైనాన్స్, ముథూట్ ఫైనాన్స్, హెఆర్‌హెచ్ నెక్స్ట్, జెన్‌ప్యాక్, ఫ్రెడ్జ్ ఐటీ, బిగ్ సిలో ఉద్యోగాల కోసం జాబ్‌మేళా ఉంటుందని, వివరాలకు 8309301395, 9866786118లో సంప్రదించాలన్నారు.

పోపా ప్రతిభా పురస్కార్‌కు దరఖాస్తులు

కాశీబుగ్గ, సెప్టెంబర్ 18: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతిభ కలిగిన పద్మశాలీ విద్యార్థులు ప్రతిభా పురస్కార్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పద్మశాలీ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ప్రతిభా పురస్కార్ కన్వీనర్ గోశికొండ సుధాకర్ కోరారు. అక్టోబర్ 14న కొత్తవాడలోని మార్కండేయ గుడి ప్రాంతంలోని పద్మశాలీ భవనంలో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం కాశీబుగ్గలో ఆవిష్కరించారు. ఎస్సెస్సీ, ఇంటర్, ఈఏసెట్, ఏఐఈఈఈ, ఐఐటీ, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9848217727, 9848708750, 984906955 నంబర్లలో సంప్రదించాని సూచించారు.

మృతుడి కుటుంబానికి పెద్ది స్వప్న పరామర్శ

నెక్కొండ, సెప్టెంబర్ 18: మండలంలోని చిన్నకోర్పోలుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు తొగరు సారంగం గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న బుధవారం గ్రామానికి చేరుకొని సారంగం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డుకు గాయాలు

ఖానాపురం, సెప్టెంబర్ 18: రోడ్డు ప్రమాదంలో హోంగార్డుకు గాయాలైన ఘటన బుధరావుపేటలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఖానాపురం స్టేషన్‌లో హోంగార్డుగా పని చేస్తున్న ఎర్రయ్య డ్యూటీలో భాగంగా బుధరావుపేట వెళ్లాడు. రోడ్డుపై లారీ బ్రేక్‌డౌన్ కాగా, ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న సమయంలో కారు ఢీకొట్టింది. దీంతో ఎర్రయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి సిబ్బంది అతడిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి 20 రోజులు

ఎండుతున్న పంటలు.. పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

కొమ్మాలలో నెర్రలువారిన వరిపొలం

గీసుగొండ, సెప్టెంబర్ 18: కాంగ్రెస్ ప్రజాపాలనలో నీళ్లు లేక వరిపొలాలు ఎండుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని కొమ్మాల, విశ్వనాథపురం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరవై రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవటంతో సుమారు 20 ఎకరాల్లో వరి పంట ఎండిపోయింది. 16 బావుల రైతులు విద్యుత్ అధికారులను సంప్రదించినా ఫలితం లేకుండాపోయిందని రైతులు వాపోతున్నారు. 20 రోజులుగా కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది రైతులు మరో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కరెంటు తీసుకుంటే లో వోల్టేజీతో మోటార్లు సక్రమంగా నడవడం లేదని చెబుతున్నారు. ఉన్నతాదికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ అమర్చాలని కోరుతున్నారు.

'ట్రస్ట్ భూములు విక్రయిస్తే ఉద్యమాలు'

మాట్లాడుతున్న కిష్టాపురం గ్రామస్తులు

రాయపర్తి, సెప్టెంబర్ 18: కిష్టాపురం క్రాస్‌రోడ్డు-కాట్రపల్లి ప్రధాన రహదారి మార్గంలో ఉన్న త్రిదండి చినజీయర్‌స్వామి ట్రస్ట్ భూములను విక్రయిస్తే ఉద్యమిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. బుధవారం వారు ట్రస్ట్ భూములను పరిశీలించారు. 26 ఏండ్ల క్రితం గ్రామానికి చెందిన ఎర్రమారెడ్డి లవకుశరెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 446 సర్వే నంబర్‌లోని 13.24 ఎకరాల వ్యవసాయ భూములను త్రిదండి చినజీయర్ స్వామి ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చినట్లు చెప్పారు. చిన్నజీయర్‌స్వామి వేద పాఠశాల నిర్మాణంతోపాటు ధర్మశాలలు, ఆధ్యాత్మిక సదస్సుల కోసం వేదికలు నిర్మిస్తానని చెప్పి కొంత నిర్మాణ పనులు చేపట్టి మధ్యలోనే నిలిపి వేసినట్లు వివరించారు. ఇటీవల కొందరు తాము ట్రస్ట్ భూములను కొనుగోలు చేస్తున్నట్లు గ్రామంలో సంచరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తోట సోమనర్సయ్య, కేమిడి యాదగిరి, ఊడుగుల వెంకన్న, చెవునబోయిన సమ్మయ్య, నవీన్‌కుమార్, అనుముల యాదయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కరీమాబాద్, సెప్టెంబర్ 18: గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఉర్సు గుట్టలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ నెల 22, 23న కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. ఈ నెల 28న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్, గురుకుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మామునూరులోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

అధిక తేమతో ఇబ్బందులు

కాశీబుగ్గ, సెప్టెంబర్ 18: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మక్క రైతులు అధిక తేమతో ఇబ్బంది పడుతున్నారు. 18 శాతంలోపు తేమ ఉంటే ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు తీసుకొచ్చే మక్కలకు 22 నుంచి 30 శాతం వరకు తేమ ఉన్నట్లు వ్యాపారులు తెలిపారు. దీంతో రైతులు మార్కెట్ పరిధిలోని సీసీ రోడ్లపైనే ఆరబోసుకుంటున్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 2090 ఉండగా, ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధరను మించి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటి వరకు మార్కెట్‌కు 93,188 క్వింటాళ్ల మక్కలు వచ్చినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. బుధవారం సుమారు 400 బస్తాల మక్కలను కొనుగోలు చేయగా, తేమ అధికంగా ఉన్న మరో 500 బస్తాల మక్కలను రైతులు ఆరబోసుకున్నారు.

కుటుంబ సభ్యులకు క్షతగాత్రుడి అప్పగింత

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్ 18: అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ స్పృహ కోల్పోయిన వ్యక్తికి ఎంజీఎంలో చికిత్స అందించి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఘటన వరంగల్‌లో జరిగింది. మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ ఎల్.అనిరుద్, సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు కొండ్రెడ్డి మల్లారెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్ కథనం ప్రకారం.. ఇటీవల వరంగల్ చౌరస్తాలో స్పృహ కోల్పోయిన వ్యక్తిని ఎంజీఎంహెచ్‌కు తరలించారు. అతడి ఫోన్ నంబర్ ఆధారంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక గ్రామానికి చెందిన కోన శ్రీనివాస్(48)గా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి బుధవారం వారికి అతడిని అప్పగించినట్లు అధికారులు, కమిటీ ప్రతినిధులు తెలియజేశారు.

చిన్నారికి ఆపరేషన్ సక్సెస్

ప్రాణపాయం నుంచి బయటపడిన కార్తీక
నాగార్జున స్కూల్ తోపాటు దాతల ఔదార్యం
'నమస్తే తెలంగాణ'కు తల్లిదండ్రుల కృతజ్ఞతలు

సర్జరీ తర్వాత క్షేమంగా ఇంటికి చేరుకున్న కార్తీకతో తల్లిదండ్రులు

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 18: ఎట్టకేలకు చిన్నారి కార్తీకకు బ్రెయిన్ టీబీ సర్జరీ సక్సెస్ అయింది. దేశాయిపేటలోని నాగార్జున స్కూల్ విద్యార్థులు, దాతల ఔదార్యంతో చిన్నారి బతికి బయటపడడంతో తల్లిదండ్రుల ఆనందానికి ఆవదుల్లేవు. కన్నబిడ్డను తిరిగి చూసే భాగ్యం కల్పించారంటూ సంతోషపడుతున్నారు. కార్తీక ఆరోగ్య పరిస్థితిపై నమస్తే తెలంగాణలో ఈ నెల 13న 'చిన్న వయస్సులో పెద్ద జబ్బు' శీర్షిక ప్రచురితమైంది. దీంతో దాతలు, నాగార్జున స్కూల్ విద్యార్థులు స్పందించి తోచిన విధంగా ఆర్థిక సాయం అందించి కార్తీక జీవితంలో వెలుగులు నింపారు.

చిన్న పిల్లల పెద్ద మనస్సు

వరంగల్ దేశాయిపేటకు చెందిన మేస్త్రీ ఇజ్జగిరి విక్రం-వెన్నెల దంపతుల కుమార్తె స్థానిక నాగార్జున స్కూల్‌లో 7వ తరగతి చదువుతోంది. బాలికకు బ్రెయిన్ టీబీ సోకడంతో మంచానికే పరిమితమైంది. అయితే, ఆపరేషన్‌కు రూ. 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో పేదరికంలో ఉన్న వారు తమ బిడ్డను కాపాడాలని దాతలను వేడుకున్నారు. ఈ నేపథ్యంలో నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు-రాజలక్ష్మి దంపతులు జోక్యం చేసుకుని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విరాళాలు సేకరించే బాధ్యతను ఉపాధ్యాయులు రహీం, అప్రాకు అప్పగించారు. వారు స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయులు కలిసి రూ. 2,26,917 సేకరించారు. అలాగే, దాతలు రూ. 88,000 వరకు సాయం చేశారు. దీంతో మొత్తం రూ. 3,14,917ను కార్తీక చికిత్స పొందుతున్న కిమ్స్ హాస్పిటల్‌కు చెక్కు రూపంలో అందజేశారు. కార్తీక తండ్రి విక్రం కుటుంబ సభ్యులు, బంధువుల వద్ద అప్పుగా సేకరించిన రూ. 5 లక్షలు దవాఖానలో డిపాజిట్ చేశాడు. దీంతోపాటు హాస్పిటల్ యాజమాన్యం కూడా డిస్కౌంట్ ఇవ్వడంతో కార్తీక సర్జరీకి అవసరమైన డబ్బులు సమకూరాయి. మంగళవారం వైద్యులు శ్రమించి సర్జరీ చేయడంతో సక్సెస్ అయింది. కార్తీక ప్రాణాపాయం నుంచి బయట పడడంతో బుధవారం తల్లిదండ్రులు ఇంటికి తీసుకొచ్చారు.

దాతల మేలు ఎన్నటికీ మరువలేం

నా బిడ్డను బతికించడానికి ఆర్థిక సాయం అందజేసిన దాతల మేలు ఎన్నటికీ మరువలేం. కోమాలో ఉన్న మా బిడ్డ ఆపరేషన్ తర్వాత ఇంటికి చేరుకున్నాం. ఇప్పుడు మా ఆనందాన్ని నోటిమాటలో చెప్పలేం. ముఖ్యంగా నాగార్జున స్కూల్ విద్యార్థులు ముందుండి ఆర్థిక సాయం అందించారు. అలాగే, నమస్తే తెలంగాణలో వచ్చిన కథనం వల్ల చాలామంది దాతలు ముందుకొచ్చి సహాయ, సహకారాలు అందించారు. వారందరికీ మా కృతజ్ఞతలు.

- కార్తీక తల్లిదండ్రులు విక్రం-వెన్నెల

మార్కెట్‌కు కొత్త పత్తి

ఎనుమాములలో క్వింటా పత్తికి రూ.7810

కాశీబుగ్గ, సెప్టెంబర్18: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం కొత్త పత్తి వచ్చింది. మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల కొబ్బరికాయ కొట్టి కాంటాను ప్రారంభించారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన కామిని రాజేశ్ కొత్తపత్తి తీసుకురాగా కామాక్షి ట్రేడర్ అడ్డి ద్వారా సప్తగిరి ఎంటర్ ప్రైజెస్ కరీదు వ్యాపారి కొనుగోలు చేశారు. మొత్తం మార్కెట్‌కు 400 బస్తాలు రాగా, 300 కొత్త పత్తి బస్తాలు వచ్చినట్లు తెలిపారు. అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు మార్కెట్‌కు 10,33,4500 క్వింటాళ్ల పత్తి వచ్చినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. బుధవారం పత్తి క్వింటాకు రూ.7810 పలికింది.

మంత్రుల పర్యటన అడ్డుకుంటాం..

- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి
- నర్సంపేట డివిజన్ మాజీ సర్పంచుల డిమాండ్

నర్సంపేట రూరల్/దుగ్గొండి, సెప్టెంబర్18 : పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు కోరారు. నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఆస్పత్రి ప్రారంభానికి వస్తున్న మంత్రులను అడ్డుకొని నిరసన వ్యక్తం చేస్తామన్నారు. బిల్లులు చెల్లించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం మొండివైఖరి వీడకుంటే గుణపాఠం తప్పదని మాజీ సర్పంచ్‌లు వీరన్న, రవి, రమేశ్, రవీందర్, లావణ్య, వెంకన్న, తిరుపతి, సుధాకర్, విద్యాసాగర్ హెచ్చరించారు.

గౌడ సంఘానికి రూ. 3 లక్షల విరాళం

రాయపర్తి, సెప్టెంబర్ 18: మైలారం గ్రామానికి చెందిన శ్రీరాజరాజేశ్వరీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత, సామాజిక సేవా కార్యకర్త పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. తన స్వగ్రామమైన మైలారం గ్రామానికి చెందిన గౌడ సంఘం నేతలు, గీత కార్మిక కుటుంబాలన్నీ హైదరాబాద్‌లో ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా కార్యాలయంలో బుదవారం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. వెంటనే శ్రీనివాస్‌రెడ్డి రూ. 3 లక్షల నగదును గౌడ సంఘం ప్రతినిధులకు అందజేశారు. దీంతో ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మైలారం శివారు చక్రుతండాకు చెందిన యాకన్నకు తన మిత్రుల ద్వారా రూ. 4 వేల నగదును అందజేశారు.

పత్తి పరిశ్రమలను అభివృద్ధి చేయాలి

కార్యక్రమంలో పాల్గొన్న రవీందర్‌రెడ్డి

కాశీబుగ్గ, సెప్టెంబర్ 18: రాష్ట్రంలోనే అధిక పత్తి దిగుబడితోపాటు టీఎంసీ మిల్లులు ఉన్న వరంగల్‌లో పత్తి పరిశ్రమను అభివృద్ధి చేయాలని తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో బుధవారం జరిగిన నూతన ఇండస్ట్రియల్ పాలసీ ఆవిష్కరణ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

సీనియర్ పాత్రికేయుడి మృతి

గీసుగొండ, సెప్టెంబర్ 18: మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మేకల దాసు(46) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఇంట్లో ఉన్న సమయంలో స్పృహ తప్పి పడిపోవడంతో స్థానికులు వాహనంలో ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు.

ఇద్దరిపై కేసు నమోదు

గీసుగొండ, సెప్టెంబర్ 18: కోనాయిమాకుల క్రాస్‌రోడ్డులోని శ్రీనివాస్ వైన్స్‌షాపు ఎదటు వేచ్చి ఉన్న 16వ డివిజన్ కీర్తినగర్ కాలనీకి చెందిన శ్రీకాంత్‌ను వరంగల్‌కు చెందిన కుసమ రమేశ్, కోల